JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి | శుక్రవారం 24-10-2025
Medchal - Malkajgiri | Friday 24-10-2025
jayabherinews
సంపుటి : 02 | సంచిక : 147 | పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 147 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com





## 'రష్యా చమురు'ను టార్గెట్ చేసిన ట్రంప్

జయభేరి, న్యూ ఢిల్లీ, అక్టోబర్ 23 :

రష్యా-ఉక్రెయిన్ మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధం ముగించే విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఈ మేరకు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా 'రష్యా చమురు'ను ట్రంప్ టార్గెట్ చేశారు. మాస్కో నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై ఇప్పటికే అధిక టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే.ఇక ఉక్రెయిన్‌తో శాంతి చర్చల విషయంలో పుతిన్ వ్యవహారశైలిపై ఆగ్రహంతో ఉన్న ట్రంప్.. రష్యాపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగానే రష్యాకు చెందిన రెండు అతిపెద్ద చమురు సంస్థలపై ఆంక్షలు విధించారు. రష్యాకు చెందిన రోస్‌నెఫ్ట్ లుకాయిల్ అనే రెండు ప్రధాన చమురు కంపెనీలపై ఆంక్షలు విధించినట్లు తెలిపింది.ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించడమే కాకుండా శాంతి ప్రక్రియపై రష్యాకు నిబద్ధత లేకపోవడం వల్లే మాస్కో యుద్ధ యంత్రాంగానికి నిధులు సమకూరుస్తున్న ఈ రెండు ఆయిల్ కంపెనీలపై ఆంక్షలు విధించినట్లు తెలిపింది. 'మేము ఆశించినట్లుగా ఉక్రెయిన్‌తో శాంతి చర్చల విషయంలో పుతిన్ నిజాయితీగా ముందుకు రావడం లేదు. అందుకు అధ్యక్షుడు తీవ్ర నిరాశకు గురయ్యారు' అని పేర్కొంది. అవసరమైతే మరిన్ని కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించింది. పుతిన్‌తో ట్రంప్ భేటీ వాయిదా పడిన నేపథ్యంలో అమెరికా నుంచి ఈ ప్రకటన రావడం అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

# లక్ష్యం రూ.లక్ష కోట్ల పెట్టుబడులు



- లైఫ్ సైన్సెస్ లో 5 లక్షల మందికి ఉపాధి
- 2030 నాటికి కల్పించేలా "రోడ్ మ్యాప్"
- త్వరలోనే అందుబాటులోకి "కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ"
- "బయో-డిజిటల్" యుగానికి అనుగుణంగా రెడీ టూ వర్క్ ఫోర్స్
- తెలంగాణ అంటే భవిష్యత్తు... అవకాశాల ఖని
- "ఆస్‌బయోటెక్ 2025" సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

జయభేరి, మెల్ బోర్న్ :

లైఫ్ సైన్సెస్ లో 2030 నాటికి కొత్తగా రూ.లక్ష కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి.. 5 లక్షల మందికి ఉపాధి కల్పించాలనే సంకల్పంతో "రోడ్ మ్యాప్"ను సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్‌బయోటెక్', విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త నిర్వహణలో మెల్ బోర్న్ లో నిర్వహిస్తున్న 'ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో ఆయన గురువారం కీలకోపన్యాసం చేశారు. రెండేళ్లలో తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలు, అవకాశాలు, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూలతలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. తెలంగాణను "గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్"గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను వెల్లడించారు.

**250 బిలియన్ డాలర్లకు చేర్చేలా....**

భౌగోళికంగా 11వ స్థానం, జనాభాలో 12వ స్థానంలో ఉన్నప్పటికీ, దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో తెలంగాణ వాటా 5 శాతం కంటే ఎక్కువగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 20242025లో తెలంగాణ జీఎస్ డీపీ వృద్ధి రేటు 8.2 శాతం కాగా, జాతీయ సగటు కేవలం 7.6 శాతం మాత్రమే ఉందన్నారు. గత 20 నెలల కాలంలో కొత్తగా రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాగా, ఇందులో లైఫ్ సైన్సెస్ రంగం ...మిగతాది 2 లో



# భారీ మెజార్టీ కోసం గట్టి ప్రయత్నం చేయాలి

**హైదరాబాద్ జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఉప ఎన్నికలో మాగంటి సునీత గోపీనాథ్ గెలుపును జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పటికే ఖాయం చేశారని, పార్టీ నేతలు ప్రజలవద్దకు వెళ్లి వారితో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలన పట్ల మరింత అవగాహన కల్పించి భారీ మెజారిటీ కోసం గట్టి ప్రయత్నం చేయాల్సి ఉన్నదని పార్టీ నేతలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పునరుద్ఘాటించారు.**

జయభేరి, హైదరాబాద్ :

నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీ పాలనతో ఇప్పటికే రాష్ట్రం గుల్ల గుల్ల అయ్యిందని, ఇక జూబ్లీహిల్‌స్‌లో తన అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఓ రౌడీషీటర్‌ను నిలబెట్టి హైదరాబాద్ ప్రజల విజ్ఞతకు కఠిన పరీక్ష పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. విజ్ఞులైన జూబ్లీ హిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన రౌడీ షీటర్ ఫ్యామిలీ నుంచి వచ్చిన అభ్యర్థిని చిత్తుగా ఓడించి, జూబ్లీహిల్స్ గౌరవాన్ని హైదరాబాద్లో శాంతి భద్రతలను కాపాడుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో, బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపు లక్ష్యంగా, పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన, ఎర్రవెల్లి నివాస ప్రాంగణంలో ...మిగతాది 2 లో

# సెటిల్మెంట్ల అడ్డాగా సీఎం ఇల్లు

**కాంగ్రెస్ పార్టీ పాలన అవినీతి కంపు రాష్ట్రవ్యాప్తంగా కొడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్ ముఖ్యమంత్రి నివాసం కేంద్రంగాని దందాలు సాగుతున్నాయని మండిపడ్డారు.**



జయభేరి, హైదరాబాద్

"తెలంగాణను మేము అగ్రికల్చర్‌లో అగ్రస్థానంలో నిలిపాము. కాంగ్రెస్ పార్టీ మాత్రం రాష్ట్రంలో గన్ కల్చర్ తీసుకువచ్చింది. రాజకీయ జీవితంలో ఇంతటి బలహీన ముఖ్యమంత్రిని చూడలేదు. ఒక మంత్రి ఇంటికి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముఖ్యమంత్రి పంపడం, నిందితుని స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని మాయమైపోవడం ఎప్పుడూ చూడలేదు. స్వయంగా ముఖ్యమంత్రి అనుచరుడు, అప్పుడు రోహిన్ రెడ్డి ఇదంతా చేశారని మంత్రి కుమార్తె ఆరోపించారు. సిగ్గు లేకుండా ముఖ్యమంత్రి మౌనంగా ఉన్నరు. రేవంత్ రెడ్డికి సిగ్గు ఉంటే కనీసం ఈ అంశంపై స్పందించాలి. అని తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి లాంటి బలహీన ముఖ్యమంత్రిని ప్రపంచంలో ...మిగతాది 2 లో

# నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి



- స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రస్తుతం అమలులో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తి వేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించడానికి వీలుగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం -2018 లోని సెక్షన్ 21(3) ని తొలగిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని తీర్మానించింది.

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 23 :

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును 2026 చివరి నాటికి లేదా 2027 ప్రారంభం నాటికి పూర్తి చేయాలని నిర్దేశించింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 3.5 లక్షల ఎకరాలకు సాగునీటితో పాటు జిల్లాలోని ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలను ఫ్లోరైడ్ రహిత ప్రాంతాలుగా చేయడానికి సంకల్పించిన ఈ ప్రాజెక్టు 44 కిలోమీటర్ల సొరంగంలో ఇప్పటికే దాదాపు 35 కి.మీ పూర్తయింది. మిగిలిన పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని మంత్రిమండలి తీర్మానించింది. ఇప్పటివరకు పనులు చేపట్టిన ఏజెన్సీ ద్వారానే పూర్తి చేయించాలని నిర్ణయించారు. ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రభుత్వం అదనంగా ఆర్థిక భారం లేకుండా ప్రాజెక్టు పూర్తి చేయాలి. టన్నెల్ బోరింగ్ మిషన్ ద్వారా కాకుండా అత్యాధునిక డ్రిల్లింగ్ పద్ధతిలో ప్రాజెక్టును పూర్తి చేయడానికి మంత్రిమండలి ఆమోదించింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేన్లు కల్పించాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ...మిగతాది 2 లో


7 లో

## బీహార్ యువతకు ప్రధాని మోదీ కీలక సూచన

"బీహార్‌లోని యువకులందరూ ప్రతి బూత్‌లో, ప్రతి ప్రాంతంలో గతం గురించి చెప్పమని వృద్ధులను కోరుతున్నాను. కొత్త తరంతో వారి కలతపెట్టే అనుభవాలను పంచుకోవడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించవచ్చు" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. "ప్రస్తుతం దేశంలో అభివృద్ధి కోసం ఒక గొప్ప యజ్ఞం జరుగుతోంది, బీహార్ కూడా దానిలో భుజం భుజం కలిపి పాల్గొంటోంది. బీహార్‌లోని ప్రతి రంగంలో, ప్రతి దిశలో పనులు జరుగుతున్నాయి. ఆసుపత్రులు నిర్మించడం జరుగుతుంది.



## ముఖ్యమంత్రికి.. పదవీ గండం..?

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 23 :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ హైకమాండ్ ఆగ్రహంగా ఉందన్న ప్రచారం ఊపందుకుంది. కొన్ని మీడియాలు ఇటువంటి కథనాలు ప్రచురిస్తున్నాయి. కానీ కాంగ్రెస్ వర్గాలు మాత్రం ఆ ప్రచారాన్ని ...మిగతాది 2 లో

## ఏపీలో భారీ వానలు

- దుబాయ్ నుంచే సీఎం సమీక్ష



జయభేరి, విజయవాడ, అక్టోబరు 23:

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పర్యటనలో ఉన్నప్పటికీ, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలపై ఆయన దుబాయ్ నుంచే ఉన్నతస్థాయి అధికారులతో మాట్లాడి యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ...మిగతాది 2 లో


## ఆసక్తికరంగా మారుతున్న బీహార్ పాలిట్రిక్స్

2 లో

# ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి

- 19ఏండ్లుగా ప్రజా సమస్యలపై గళమెత్తుతున్నం
- పార్టీల వల్ల ప్రజలకు మంచి జరగాలె
- ఈనెల 25 నుంచి తెలంగాణ జాగృతి జనం బాట
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 23:



ప్రజలు కోరుకుంటే తప్పక రాజకీయ పార్టీ పెడతానని, ప్రజాభిప్రాయ సేకరణకే ఈనెల 25వ తేదీ నుంచి తమ సొంత ఊరు నిజామాబాద్ నుంచి జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్సీ,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. జాగృతి నేతలతో కలిసి గురువారం ఆమె శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. తనను ఆశీర్వదించాల్సిందిగా శ్రీ స్వామి వారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. మొన్న తిరుపతిలో వెంకన్న స్వామిని ఇప్పుడు యాదాద్రిలో నరసన్నను దర్శించుకొని, ప్రజా సమస్యలను అర్థం చేసుకునే శక్తి ఇవ్వాలని కోరుతూ దైవదర్శనాలు చేసుకుంటున్నామన్నారు. ప్రతి జిల్లాలో రెండు రోజుల చొప్పున 33 జిల్లాలలో నాలుగు నెలల పాటు జనం బాటలో ఆయా స్థానిక సమస్యలు తెలుసుకుంటామని మేధావులు,విద్యావంతులు రైతులు యువత మహిళలు అలాగే అన్ని వర్గాలతో మమేకమవుతామని, ప్రజా సమస్యల పరిష్కారం ఎలా చేయాలన్న విషయంపై దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడేందుకు జాగృతికి ఈ జనం బాట ఒక వేదికగా మారనుందని కవిత చెప్పుకొచ్చారు. మళ్లీ వచ్చినప్పుడు యాదాద్రి సమస్యలపై స్పందిస్తా.. తెలంగాణ వచ్చాక కేసీఆర్ యాదాద్రిని చక్కగా పునర్నిర్మించారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. యాదాద్రి ప్రాశస్త్యాన్ని కాపాడే విధంగా ఇప్పుడున్న ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. తాము వస్తుంటే విచిత్రమైన హోర్డింగ్ చూశాం. అలా కాకుండా తిరుమలలో మాదిరిగా స్వామి వారి హోర్డింగ్ లు చిత్రపటాలే ఇక్కడ ఉండేలా చూడాలి. మళ్లీ యాదాద్రికి వస్తాం. అప్పుడు ఇక్కడున్న అన్ని సమస్యలపై వివరంగా మాట్లాడతా అని ఆమె అన్నారు. పుష్కలంగా రాజకీయాలు తప్పక మాట్లాడతాం తెలంగాణ జాగృతి ఎన్జీవోగా పుట్టి 19 ఏళ్లుగా కొనసాగుతోంది. ప్రజా సమస్యలతో పాటు రాజకీయ అంశాలను కూడా గతంలో మేము మాట్లాడాం. ఎప్పుడు మాట్లాడుతూనే ఉంటాం అని కవిత ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా రాజకీయాలు రాజకీయ సమీకరణాలు మాట్లాడటం జరిగింది. సివిల్ సొసైటీ సంస్థ అయినప్పటికీ అవసరమైతే రాజకీయాలు పుష్కలంగా మాట్లాడతాం అన్నారు. రాజకీయాలు మాట్లాడాలంటే రాజకీయ పార్టీగానే ఉండాల్సిన అవసరం లేదు. పార్టీ రావాలని ప్రజలు కోరుకుంటే తప్పకుండా వస్తాం. అందులో ఇబ్బందేమీ లేదు. ఏపీలో మూడు, తమిళనాడులో రెండు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. కేరళలో గల్లీకి ఒక పార్టీ ఉంది. పార్టీలు ఉండటం పెద్ద విషయం కాదు. వాటి వల్ల ప్రజలకు మేలు జరగాలి. నేను పార్టీ పెడితే నాకు లాభం కాదు. ప్రజలకు మేలు జరిగేందుకు ప్రయత్నిస్తా. ప్రజలు ఏం కోరుకుంటున్నారో.. తెలుసుకునేందుకు 'జనం బాట' ద్వారా వారిని కలిసేందుకు వెళుతున్నాం అని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు.



## గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సీఐ భాస్కర్ రావు

జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 23:

ఆధునిక సాంకేతిక యుగంలో నేర ప్రవృత్తి మారింది.. కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసగిస్తున్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని నేరస్తుల మోసాలకు బలికాకుండా స్వీయ రక్షణ పెంపొందించుకోవాలని యాదగిరిగుట్ట సీఐ భాస్కర్ రావు సూచించారు. యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద కందుకూరు గ్రామంలో గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ సిబ్బందితో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి గ్రామ ప్రజలకు సీసీ కెమెరాల యొక్క విశిష్టతను చైన్ స్నాచింగ్ గురించి సైబర్ క్రైమ్ గురించి అవగాహన కలిగించి సోషల్ మీడియా వల్ల జరుగుతున్న ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ గురించి అవగాహన సదస్సు నిర్వహించి అట్టి ఫ్రాడ్స్ బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేసి,గ్రామ యువకులు విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి ఇలాంటి సంఘటనలు జరిగినచో పోలీసు వారికి సమాచారం ఎలా ఇవ్వాలి అని 112 టోల్ ఫ్రీ నెంబర్ యొక్క విశిష్టతను తెలియజేయడం జరిగింది.

## బాపు.. మా బిడ్డ పెళ్లికి రా..!

- మాజీ సిఎం కేసీఆర్ కు పెళ్లి పత్రిక అందజేసిన గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి దంపతులు



జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 23:

బాపు.. మా బిడ్డ పెళ్లికి వచ్చి ఆశీర్వదించు.. భోజన తాంబూలాలు స్వీకరించి మమ్ము ఆనందపరచు.. అంటూ మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి దంపతులు మాజీ సిఎం కెసిఆర్ కు విజ్ఞప్తి చేశారు. గురువారం ఎర్రవెల్లి నివాసంలో మాజీ సిఎం, బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ను వారు కలిశారు. తమ రెండవ కుమార్తె ఆహ్వాన పెళ్లి పత్రికను అందజేశారు. వివాహానికి తప్పక హాజరు కావాలని కోరారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయం



జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 23:

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి, మాదాపురం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గతంలో మహిళా సంఘాల సభ్యులకు నాలుగు వడ్ల కొనుగోలు కేంద్రాలు ఉండేవని ,ఈ సంవత్సరం మహిళలకు పెద్దపీట వేయాలని ఉద్దేశంతో 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ఆధ్వర్యంలో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు నాణ్యమైన వడ్లను కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొందాలని అన్నారు .దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు నిర్వాహకులు, అధికారులు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన చైతన్య మహేందర్ రెడ్డి, తాసిల్దార్ దేశ నాయక్ ,ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, విద్యుత్ ఏఈ బిక్షపతి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఎస్సై తక్యుద్దీన్, ఏటీఎం రమణ, ఏ ఈ ఓ తిరుమలరావు, నాయకులు దేవరూప్పల ఐలయ్య, భూక్య రాజారాం నాయక్, భాస్కర్ నాయక్, డొంకని వెంకటేష్ యాదవ్, రైతులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 23:

ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలో జాతీయ గాలికుంటు నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత గాలికుంటు నివారణ వ్యాధి టీకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకడం వలన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోవడం అబార్షన్ కావడం జరుగుతుందని అన్నారు. రైతులు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దత్తాయిపెల్లి డాక్టర్ రామారావు ఎస్ శేఖర్, ఎల్ ఎస్ ఏ రాఘవేందర్, ఎండి శంషుద్దీన్, గోపాలమిత్రలు ఎన్ వీరు,తలారి బాలేష్, రైతులు పాల్గొన్నారు.



## బీహార్ యువతకు ప్రధాని మోదీ

మంచి పాఠశాలలు నిర్మిస్తున్నారు. కొత్త రైల్వే మార్గాలు నిర్మించడం జరుగుతుంది. దీనికి ప్రధాన కారణం దేశం, బీహార్ రెండింటిలోనూ స్థిరమైన ప్రభుత్వం ఉంది. స్థిరత్వం ఉన్నప్పుడు, అభివృద్ధి వేగవంతమవుతుంది. ఇది బీహార్ ఎన్డీఏ ప్రభుత్వ బలం, అందుకే నేడు బీహార్‌లోని ప్రతి యువకుడు 'బీహార్ లో అభివృద్ధి జరగాలంటే, ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ రావాలి' అని ఉత్సాహంగా చెబుతున్నారు" అని ఆయన అన్నారు. "బీహార్ యువకులందరూ నిర్వహించాల్సిన మరో పని ఉంది. ఎన్నికల సందడి, ఛత్ అనే గొప్ప పండుగ కూడా మధ్యలో వస్తుంది. కానీ ఛత్ తర్వాత వెంటనే, అక్టోబర్ 31న, జాతీయ ఐక్యతా దినోత్సవం, దేశ గొప్ప నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి. ఈ రోజున ఐక్యతా పరుగు నిర్వహించాలి. ప్రతి గ్రామంలో ఎంత ఎన్నికల కోలాహలం ఉన్నా, సర్దార్ పటేల్‌ను గుర్తుంచుకోవాలి. పెద్ద నగరాల్లో, ప్రతి వార్డులో 1520 నిమిషాల ఐక్యతా పరుగు నిర్వహించాలి. వీలైనంత ఎక్కువ మంది యువతీయువకులు అందులో చేర్చాలి" అని ప్రధాని మోదీ అన్నారు. "నా శక్తినంతా 1.4 బిలియన్ల దేశ ప్రజల నుండి నేను పొందాను, ఈ శక్తి అంతా ఒక ఓటరు నుండి వచ్చిన ఒకే ఓటు శక్తి. ఆ ఓటు నేడు రామాలయం నిర్మించే పరిస్థితిని సృష్టించింది. ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. దేశం నక్సలిజం నుండి స్వేచ్ఛ వైపు వేగంగా కదులుతోంది. ఇది ఓటు శక్తి, బీహార్‌లోని సోదర, సోదరీమణులు భారతదేశంలో ఓటు శక్తి గురించి గొప్ప అవగాహన కలిగి ఉన్నారని నమ్ముతున్నాను. అందుకే, ఒకసారి జంగిల్ రాజ్‌ను తొలగించిన వారు, ఎట్టి పరిస్థితుల్లోనూ అది తిరిగి రాకూడదని కోరుకుంటున్నారు." అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. "ఈ రోజు బీహార్ బిడ్డల ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నారు. ఇది మనందరికీ చాలా గర్వకారణం. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలైనా, విమానయానం నుండి అంతరిక్ష సాంకేతికత వరకు, ఫ్యాషన్ టెక్నాలజీ, ఫిన్‌టెక్ పరిశ్రమ అయినా, లేదా వైద్య విద్య, మీడియా వంటి రంగాలైనా, బీహార్ బిడ్డలు ప్రతిచోటా తమదైన ముద్ర వేశారు" అని ప్రధానమంత్రి మోదీ అన్నారు. "తమను తాము కూటమి అని పిలుచుకునే వారిని బీహార్ ప్రజలు లఠ్‌బంధన్ అని పిలుస్తారు. వారికి కర్రలు పట్టుకోవడం, పోరాడటం మాత్రమే తెలుసు. లఠ్‌బంధన్‌కు, వారి స్వంత స్వార్థమే ప్రధానం. వారు బీహార్ యువత గురించి పట్టించుకోరు. దశాబ్దాలుగా, దేశంలోని బీహార్‌లోని యువత నక్సలిజం, మావోయిస్టు ఉగ్రవాదంతో బాధపడ్డారు. కానీ ఈ వ్యక్తులు మీ కంటే వారి స్వంత స్వార్థానికే ప్రాధాన్యత ఇచ్చారు. వారు మావోయిస్టు ఉగ్రవాదం సహాయంతో ఎన్నికలలో గెలుస్తూనే ఉన్నారు" అని ఆయన అన్నారు. "బీహార్‌ను నాశనం చేయడంలో నక్సలిజం, మావోయిస్టు ఉగ్రవాదం ప్రధాన పాత్ర పోషించాయి. ఈ మావోయిస్టులు పాఠశాలలు, కళాశాలలు లేదా ఆసుపత్రులను తెరవడానికి అనుమతించరు. బాంబులతో ఉన్న ప్రభుత్వ సంస్థలను నాశనం చేస్తారు. వారు పరిశ్రమలను ప్రవేశించడానికి అనుమతించరు. వారితో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. బీహార్‌లోని రెండు తరాల భవిష్యత్తును నాశనం చేశారు" అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## జిహెచ్ఎంసి జలమండలి అధికారులు సమన్వయ లోపం

- స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి

జయభేరి, గడ్డిఅన్నారం :



గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి జలమండలి అధికారులతో కలిసి గౌతమ్ నగర్ కాలనీ వాసులతో జరుగుతున్న స్ట్రామ్ వాటర్ పనులను పర్యవేక్షించారు. గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని పటేల్ నగర్, గౌతమ్ నగర్ కాలనీల్లో జిహెచ్ఎంసి నిధులతో మంజూరైన స్ట్రామ్ వాటర్ పనులు జరుగుతున్నాయి. అయితే, మంచినీటి పైప్ లైన్ మధ్యలో ఉండడం వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయి. జిహెచ్ఎంసి, జలమండలి అధికారుల మధ్య సమన్వయం లోపం కారణంగా ఈ ఆలస్యం జరుగుతోందని కార్పొరేటర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీవాసులు మంచినీటి పైపులు కాలుష్యం అవుతున్నాయని కార్పొరేటర్ కి తెలియజేయడంతో, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించడానికి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సరూర్నగర్ సర్కిల్ 5 జిహెచ్ఎంసి డి.ఈ విజయ్ తో ఫోన్ లో మాట్లాడుతూ..జరుగుతున్న పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అధికారులు నిత్య పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే జిహెచ్ఎంసి మరియు జలమండలి అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. త్వరలోనే స్ట్రామ్ వాటర్ పనులు పూర్తవుతాయని, కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయని కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రజిత, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జలమండలి కాంట్రాక్టర్ శ్రీకాంత్ మరియు గౌతమ్ నగర్ కాలనీ అధ్యక్షులు కళ్లెం మధుసూదన్ రెడ్డి, రమేష్, నగేష్, ప్రవీణ్, మోహన్ రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా..

- మల్లాపురం గ్రామంలో విద్యార్థులను అడిగిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు

జయభేరి, యాదగిరిగుట్ట అక్టోబర్ 23:



మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా అవి రిచుకలంగా ఉంటున్నాయా లేదా అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు గురువారం మల్లాపురం గ్రామంలోని విద్యార్థులను ముఖాముఖి అడిగి తెలుసుకున్నారు. గురువారం మల్లాపురం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాహ్నం భోజనం గురించి యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంత్ రావు ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. విద్యార్థులకి పెట్టిన ఆహారంని పరిశీలించారు. రోజు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం పెడుతున్నారా అని విద్యార్థులని అడిగారు. టీచర్స్ అందరూ రోజు వస్తున్నారా. 10 వ తరగతి విద్యార్థులకి సాయంత్రం ప్రత్యేక తరగతులు నడుస్తున్నాయా అని స్కూల్ ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఎన్ని ధాన్యం కుప్పలు వచ్చాయి. అన్ని కుప్పలను ఈరోజు మాయిచ్చర్ (తేమ) చెక్ చేస్తున్నారా. తేమ శాతం వచ్చిన వాటిని వెంటనే తూకం వేసి లారీ లోడ్ చేసి మిల్లులకు తరలించాలి ... ఆలస్యం చేయొద్దు అని ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో కరెంటు సదుపాయం లేదు .. కల్పించాలి అని రైతులు కోరడంతో వెంటనే సంబంధిత కరెంటు ఎస్ ఈ కి ఫోన్ చేసి సాయంత్రం లోపు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. రైతులు ఎవ్వరు కూడా బయట దళారులకు ధాన్యం విక్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని సూచించారు.

## ప్రశాంత్ సింగ్ ను పరామర్శించిన ఎంపి అరవింద్, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

జయభేరి, సికింద్రాబాద్;

యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రశాంత్ సింగ్ ను భాజాపా ఎంపీ ధర్మపురి అరవింద్, భాజాపా ఎమ్మెల్యే శాసనసభపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి లు పరామర్శించారు. శరీరం నుండి బుల్లెట్ ను తొలగించి చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు చెప్పినట్లు ధర్మపురి అరవింద్ తెలిపారు.ప్రశాంత్ సింగ్ ఆరోగ్య పరిస్థితి క్రమక్రమంగా మెరుగవుతుందని నాలుగైదు రోజుల్లో డిశ్చార్జ్ చేయనున్నట్లు వెల్లడించారు. గో రక్షకుడిగా ఉన్న ప్రశాంత్ సింగ్ పై కాల్పులు జరగడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నట్లు తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం, ముస్లిం ఓటర్లు జూబ్లీహిల్స్ లో ఓటు వేయరనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఘటనపై ఇప్పటివరకు స్పందించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సెక్యులరిజం అనే భావన నుండి బయటకు రావాలని లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బెదిరించే నైజం ఉంది కానీ గోరక్షకుడిగా ఉన్న ప్రశాంత్ సింగ్ కు అలాంటి వ్యక్తిత్వం లేదని అసత్య ప్రచారాలు మానుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షేనిచాయనడానికి ఇటీవల జరుగుతున్న ఘటనలే నిదర్శనమని అన్నారు. హిందువులపై జరుగుతున్న దాడి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి ఏంటో అర్థం అయిందని అన్నారు.

# భూ నిర్వాసితులకు అండగా సిపిఎం పార్టీ

- నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం
- సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్. రాజు

జయభేరి, షాద్ నగర్, అక్టోబర్ 23 :




ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ భూ నిర్వాసితుల ఆధ్వర్యంలో కేశంపేట్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో భూ నిర్వాసితులు ఒకరోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందుకూరి జగన్ డివిజన్ కార్యదర్శి ఎన్. రాజు మాట్లాడుతూ; రంగారెడ్డి జిల్లాలో మొత్తం 26 గ్రామాల గుండా ఆరు మండలాల్లో ట్రిబుల్ ఆర్ రోడ్ అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేస్తుందని అన్నారు. షాద్ నగర్ నియోజకవర్గం లోని కేశంపేట్ మండలంలోని 9 రేకుల నిడద వెల్లి గ్రామ ట్రిబుల్ ఆర్ రోడ్డు అలాన్మెంట్ పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలైన్మెంట్ను ప్రకటిస్తూ అలాగే రూట్ మ్యాప్ ఇస్తూ సర్వే నెంబర్లతో సహా ఇవ్వటం వలన ఆ సర్వే నెంబర్ లో ఉన్నటువంటి రైతులు అనేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతూ అనేక రూపాలలో నిరసన వ్యక్తం చేయాలని ముఖ్యంగా ఈ ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మ్యాపులో ఉన్నటువంటి భూముల పట్టాదారులు మొత్తం పేద రైతాంగం ఒక్కొక్కరికి రెండు ఎకరాలు మూడు ఎకరాలు ఉన్నటువంటి పేదలు మాత్రమే ఉన్నారు. పేద రైతులు భూములపై వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది. ఈ ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ఒకచోట ఒకరకంగా ఇంకోచోట ఇంకోరకంగా ప్రకటిస్తూ ఇది కేవలం ఎక్కడ ప్రకటించిన అట్టి భూముల రైతులు పేద రైతులు ఉన్నారు. ఇది కేవలం పెట్టుబడుదారుల ప్రయోజనం కోసమే ఈ ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ను చేస్తున్నారని ఇది పేద రైతుల కోసం కాదని ఇది పేదరిక రైతుల కోసం కాదని అందుకనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి నిత్యం వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నటువంటి మా పేద రైతుల పొట్ట కొట్టొద్దని రైతులు తీవ్రమైనటువంటి ఆందోళన గురవుతున్నారు. దీని వలన పేద రైతులు మా భూములు పోవడం వల్ల మేము జీవించేది ఎట్లా బ్రతికేది ఎట్లా అని ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి పేద రైతుల భూముల జోలికి రావద్దని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పేదల పొట్ట కొట్టొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా 90% రైతులకు చిన్న సన్నకారు రైతులు ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్లో తమ భూములను కోల్పోతున్నారన్నారు. కాబట్టి పాత అలైన్మెంట్ ప్రకారమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీను నాయక్, భూ నిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి వెలుగు ఒక పుస్తకం

- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అద్భుతమైన నూతన ఆల్ ఇన్ వన్ పుస్తకం
- డైరెక్టర్ బోయపల్లి మధు
- యూనిటీ పబ్లికేషన్స్ నూతన పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్న శ్రీవేంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కాలేజ్ చైర్మెన్ పమ్మి సుధాకర్ రెడ్డి

జయభేరి, ఎల్బీనగర్, అక్టోబర్ 23 :



పరుగెడుతున్న ప్రపంచంలో నిరుద్యోగులు ఉన్నత స్థాయికి ఎదగాలంటే నూతన కమ్యూనికేషన్ నూతన ఆవిష్కరణలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని డైరెక్టర్ బోయపల్లి మధు అన్నారు. గురువారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిరుద్యోగుల కోసం ప్రత్యేకంగా ఆయన తయారు చేసిన ఆల్ ఇన్ వన్ జనరల్ అవేర్నెస్ పుస్తకాన్ని శ్రీ వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కాలేజ్ చైర్మన్ పమ్మి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనిటీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బోయపల్లి మధు మాట్లాడుతూ; పరుగెడుతున్న పోటీ ప్రపంచంలో నిరుద్యోగ అభ్యర్థులు అనేక పుస్తకాలు చదివి అయోమయంలో పడుతున్నారని అలాంటి ఇబ్బందులు పడకుండా ఒకే పుస్తకంలో అన్ని సబ్జెక్టులను కుదించి క్షున్న పరిశీలన చేసి పన్నెండు సబ్జెక్టులను గత కేంద్ర ప్రభుత్వ పరీక్షల్లో అడిగిన ప్రశ్నల బిడ్ బ్యాంకు ని కవర్ చేస్తూ అన్ని అంశాలను నిపుణులతో కలిసి తయారు చేయడం జరిగిందని అన్నారు. గత 8 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రాల కోచింగ్ సెంటర్లలో బోధన చేసిన అనుభవంతో ఎలాంటి పోటీ పరీక్షకి అయినా సిద్ధం కావడానికి యూనిటీ పబ్లికేషన్స్ పుస్తకం అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

**అన్ని కేంద్ర ప్రభుత్వాలకు ఒకే పుస్తకం**

యూనిటీ పబ్లికేషన్స్ పుస్తకం ముఖ్య ఉద్దేశం.. అనేక రకాల ఉద్యోగాలకు అనేక రకాల పుస్తకాలు చదవడం భారంగా భావిస్తున్న విద్యార్థులకు ఈ ఒకే పుస్తకం ఉత్తమం. అన్ని సబ్జెక్టులను కవర్ చేస్తూ ఉన్నత నైపుణ్యంతో విద్యార్థులు అన్ని విధాలుగా అర్థం చేసుకునే విధంగా దీని రూపొందించామని డైరెక్టర్ మధు అన్నారు. నిరుద్యోగులను ఉద్యోగులుగా తీర్చిదిద్దాలనే ఏకైక లక్ష్యంతో ప్రతి అంశానికి క్షుణ్ణంగా ఇందులో చేర్చడం జరిగిందని అన్నారు. అందరి నిరుద్యోగాల జీవితాలలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో తయారు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ మాట్లాడుతూ; ఎక్కడ లేని విధంగా ఆంగ్ల భాషలో అన్ని పోటీ పరీక్షలకు చాలా చక్కగా ఎనిమిది సంవత్సరాలు వివిధ స్టడీ సర్కిల్ లలో బోధించిన అనుభవంతో ఈ చక్కటి పుస్తకాన్ని తయారు చేయటం జరిగిందని అన్నారు. ప్రతి విద్యార్థికి ఈ పుస్తకం అన్ని విధాల ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కారుగుర్తు కే ఓటు

జయభేరి, మేడిపల్లి :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ మద్దతుగా రహమత్ నగర్ డివిజన్ ప్రచారంలో మాజీమంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి,ఘట్కేసర్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, కిరణ్ నాయక్, వారికల శ్రీనివాస్, సాయి, లోకేష్, తదితరులు కలిసి పాల్గొని కారుగుర్తు కి ఓటు వేసి మాగంటి సునితమ్మను గెలిపించాలని అభ్యర్థించారు.



# పేకాట నిర్వాహకులు పై పోలీసులు మెరుపు దాడులు

- పేకాట (కోత ఆట) నిర్వాహకుడిని సహా 11 మంది పోలీసు అదుపులో
- 19.20 లక్షల నగదు, 17 మొబైల్ ఫోన్లు, 2 బైకులు, ఒక కారు సీజ్

జయభేరి, పరవాడ:



అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి. విష్ణు స్వరూప్ పర్యవేక్షణలో పరవాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది బుధవారం రాత్రి పెద్ద ఎత్తున చేపట్టిన దాడిలో పేకాట నిర్వాహకుడిని సహా 11 మందిని పోలీస్ అదుపులోకి తీసుకొని రూ.19.20 లక్షల నగదు, 17 మొబైల్ ఫోన్లు, 2 బైకులు, ఒక కారు సీజ్ చేశారు. తేది 21.10.2025 న రాత్రి 9.00 గంటల సమయంలో విశ్వసనీయ సమాచారంపై పరవాడ పోలీస్ స్టేషన్ సీఐ ఆర్. మల్లికార్జున రావు నేతృత్వంలో హెచ్‌సీలు సాయి సంతోష్, లోవరాజు, పీసీలు జి.ఎస్.ఎస్.వి. నాయుడు, పి. నాయుడు, జి. శ్రీనివాసరావు కలిసి నక్కవానిపాలెం గ్రామ శివారులో దాడి చేయగా, కొంతమంది వ్యక్తులు వలయంగా కూర్చుని డబ్బును పణంగా పెట్టి కోత పేకాట ఆడుతున్నట్లు గుర్తించారు. పోలీసులు వెళ్ళగానే కొందరు పారిపోవడానికి ప్రయత్నించగా, వారిలో 11 మందిని అదుపులోకి తీసుకొని మిగతావారు తప్పించుకున్నారు.

దర్యాప్తులో ప్రధాన నిర్వాహకుడిగా జెర్రిపోతుల శివ గుర్తించబడ్డాడు. ఇతడు లంకెలపాలెం వద్ద ఒక రెస్టారెంట్ నడుపుతూ పేకాటను ఆర్గనైజ్ చేస్తున్నాడని ఒప్పుకోవడంతో తన వద్ద ఇతరుల వద్ద నుండి మొత్తం రూ.19,20,300/నగదు, 17 మొబైల్ ఫోన్లు, 2 బైకులు, ఒక హ్యుందాయ్ i20 కారు, 10 కొత్త పేక కట్టలు, 52 ఆడుతున్న పేక ముక్కలు, 2 చార్జింగ్ లైట్లు, 2 టార్పాలిన్లు స్వాధీనం చేసుకొన్నారు. అదుపులోకి తీసుకున్న వారిపై ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్, భారతీయ న్యాయ సంహిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించబడుతుంది అని సీఐ మల్లికార్జునరావు అన్నారు ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు సూచనగా పేకాట, జూదం, గేమింగ్ లాంటి కార్యకలాపాలు చట్టరీత్యా నేరమని తెలియజేస్తూ, ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# టికెట్ కోసం కేశినేని చిన్ని రూ. 5 కోట్లు అడిగారు

- కొలికపూడి శ్రీనివాస్ సంచలన ఆరోపణలు

జయభేరి, విజయవాడ, అక్టోబరు 23:

తిరువూరులో టీడీపీలో ఏర్పడ్డ వివాదం పీక్స్‌కు చేరుకుంది. విజయవాడ ఎంపీ కేశినేని చిన్నీకి వ్యతిరేకంగా గళం వినిపిస్తున్న స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ తన నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఎంపీ చిన్నీని టార్గెట్ చేశారు. తనకు టికెట్ ఇప్పించేందుకు ఐదు కోట్లు అడిగారని ఆరోపించారు. మూడు దఫాలుగా అరవై లక్షలు ట్రాన్స్‌ఫర్ చేసినట్టు చెప్పారు. మరో 50 లక్షల రూపాయలను చిన్ని పీఏకు ఇచ్చినట్టు తెలిపారు. మిగిలిన డబ్బులు గురించి రేపు వివరాలు వెల్లడిస్తానని పేర్కొన్నారు. నిజం గెలవాలి నిజమే గెలవాలని అన్నారు. కొలికపూడి కామెంట్స్‌పై చిన్ని కూడా అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. తాను డబ్బులకు పదవులు ఇచ్చే వాడిని కాని అన్నారు. చంద్రబాబును అవమానించిన వారికి ఎలాంటి పదవులు ఇవ్వబోమని స్పష్టంచేశారు. అసలు కోవర్టులకు పదవుల ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. మొదటి నుంచి కూడా కొలికపూడి వ్యవహారం టీడీపీలో తలనొప్పిగానే ఉంది. పార్టీ లైన్‌కు వ్యతిరేకంగా మాట్లాడటం, ప్రజల్లోకి వెళ్లే టైంలో దూకుడుతనం అన్నీ రివర్స్ అవుతూనే ఉన్నాయి. వీటికితోడు స్థానిక నేతలతో సున్నం పెట్టుకవడం కొలికపూడిని టీడీపీ అధినాయకత్వం పట్టించుకోవడం మానేసింది. ఈ మధ్యాకాలంలో కేశినేని చిన్నిని టార్గెట్ చేస్తూ తరచూ కొలికపూడి విమర్శలు చేస్తున్నారు. దీన్ని కూడా అధిష్ఠానం సీరియస్‌గా తీసుకుంది. మొన్నీ మధ్య చంద్రబాబు ఆ ప్రాంతంలో పర్యటించినా కొలికపూడిని చాల దూరం పెట్టారు. ఆయన పర్యటనలో కనిపించినా చంద్రబాబు మాత్రం పట్టించుకోలేదు. కొలికపూడి వ్యవహార శైలి కారణంగా ఆయన్ని దూరం పెడుతూ వచ్చింది. ఆయన కూడా పార్టీలో గౌరవం లేదని భావించి వేరే దారి చూసుకునందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోంది. ఫైనల్‌గా రాష్ట్రాధ్యక్షుడితో సమావేశమై తేల్చుకోవాలని భావించారు.



# ఆరోగ్యశ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించాలి

- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి డిమాండ్

జయభేరి, పరవాడ:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్లో ఆరోగ్యశ్రీ సేవలు సెప్టెంబర్ 24 నుండి ఓపి, అక్టోబర్ 10 నుండి ఎమర్జెన్సీ సేవలు అన్ని బంద్ అవ్వడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేసి సేవలను తిరిగి అమలలోకి తేవాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన పరవాడలో సిఐటియు సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆరోగ్యశ్రీ సేవలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నెట్వర్క్ ఆసుపత్రిలో ఆరోగ్య సేవలు బంద్ కావడంతో పేదలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అత్యవసర సేవలు కూడా బంద్ కావడంతో రోగులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని అన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ రాష్ట్రవ్యాప్తంగా 2700 కోట్లు బకాయి పెట్టిందన్నారు. యాక్సిడెంట్ కేసులు, గర్భిణీలు సొంత ఖర్చులతో వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గని శెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యం పేదలకు అందని దక్షగా మారుతుందని అన్నారు. ప్రైవేటీకరణ విధానాలను ఇప్పటికైనా మానుకోవాలని ప్రభుత్వాన్ని గనిశెట్టి హెచ్చరించారు. ప్రభుత్వ రంగంలోనే వైద్య సేవలను మెడికల్ కాలేజీలను ప్రభుత్వ రంగంలోనే నడిపించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కర్రీ పోతి నాయుడు, పి చిన్నారావు, దూళి దేముడు, వై వెంకటరమణ, ఎస్.అప్పలరాజు, కొల్లు రాము తదితరులు పాల్గొన్నారు

# సంస్కృతి గ్లోబల్ స్కూల్లో ఎన్.సి.సి కొరకు అభ్యర్థులు ఎంపిక




జయభేరి, పరవాడ:

ఆంధ్ర గర్ల్స్ బెటాలిన్ విజయనగరం కమండింగ్ ఆఫీసర్ కల్నాల్ గోపేంద్ర ఆధ్వర్యంలో సుభేదార్ మేజర్ ధర్మషీల్ బోదెల్ (సేన మెడల్) పర్యవేక్షణ లో సుభేదార్ కె.కె నాగేశ్వర రావు, హవల్దార్ ములేయ్ ఎ.ఆర్, హవల్దార్ ఎమ్.బాషాలు కలిసి సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో నూతనంగా ప్రారంభమైన ఎన్.సి.సి టూ ఆంధ్ర గర్ల్స్ సబ్ యూనిట్ నుండి ఇరువైఐదు(25 )మంది క్యాడిట్ లను ఎంపిక చేశారు. వీరికి ఇక నుండి ఎన్.సి.సి లో ఉన్నా సాయుధదళ తర్ఫిదు మొదలు అవుతుంది అని కమండింగ్ ఆఫీసర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి మాట్లాడుతు ప్రతి ఒక్క ఆడపిల్ల స్వశక్తి సంపన్నురాలు కావాలంటే ఆత్మవిశ్వాసం పెంచే ఇటువంటి సాయుధదళ విభాగలలో చేరాలన్నారు. పాఠశాల యాజమాన్యం అందిస్తున్న ఇటువంటి సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ బావి భవిష్యత్తుకు ఇది చాలా ఉపయోగకరం అని చెప్పారు.

# పట్టణ బ్యాంక్స్ సమావేశం



జయభేరి, దేవరకొండ :

పట్టణ బ్యాంక్స్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మహిళా సంఘాల ఋణం మంజూరి, విధి వ్యాపారుల ఋణం మంజూరి, కొత్త సంఘాల ఏర్పాటు చేయడం గురించి మాట్లాడడం జరిగింది. ఇట్టి సమావేశంలో మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన (PMSBY) కి అందరు వాహనదారుల నుండి దరఖాస్తు స్వీకరించాలి అని మునిసిపల్ సిబంది, మెప్మా రిసోర్స్ పర్సన్ (ఆర్.పి) లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ PMSBY భీమా కు సంవత్సానికి 2ం రూపాయిలు చెలిస్తే ప్రమాదం జరిగినపుడు 2 లక్షల వరకు భీమా వర్తిస్తది అని చెప్పడం జరిగింది. ఈ సమావేశంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ శ్రీ శివాజీ, దేవరకొండ మున్సిపాల్ కమిషనర్ శ్రీ వై. సుదర్శన్ మెప్మా టీ.ఎం.సీ. జగమంతు, డి.ఇ.ఓ. జహంగీర్, మెప్మా ఆర్ పి.లు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ ఆకాశ దిపోత్సవ పూజలు



జయభేరి, దేవరకొండ :

రెండవరోజు శ్రీ భక్త మార్కండేయ, భవాని మృత్యుంయేశ్వర దేవస్థానంలో ధ్వజస్తంభ ఆకాశ దిపోత్సవ పూజలు నిర్వహించి అధ్యక్ష దంపతులు వనం జగదీశ్వర్ సుజాత, వడ్డేపల్లి గోపాల్ గీతలు ఆకాశ దీపోత్సవం నిర్వహించారు. అనంతరం 31వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా శ్రీమతి శ్రీ వడ్డేపల్లి గీత గోపాల్ దేవస్థానంలో వివాహ వార్షికోత్సవం నిర్వహించుకున్నారు. వారికి దేవస్థానం నుండి స్వామి ఆశీర్వచనం వేదమంత్రాలతో అందజేయడం జరిగింది. భక్తులు దేవస్థానంలో కార్తీక దీపంలు వెలిగించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మస్న మణిదీప్ ప్రధాన కార్యదర్శి, చేరిపల్లి జయలక్ష్మి, మాకం చంద్రమౌళి, వనం వసంత, వడ్డేపల్లి పార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్స్వరూప!

ఆ.వె. వృక్షమందు గలవు పక్షులు రెండును
ఒక్క పక్షి ఫలము మెక్కు చుండ
దేవుడనెడి పక్షి తిలకించు వాడగు
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. పరమ విభుడు నన్ను పలికించు చుండగా
పలుకు చుంటి నిట్లు పద్యములను
ఇదియె చాలు నాకు ఇంకేమి వలదయ్య
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. సంశయమ్ము లెపుడు సద్బుద్ధి వలననే
తీరిపోవు ననుచు తెలియవలెను;
సత్య బుద్ధి వలన సమకూరు నన్నియు
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. త్రికరణ ములయందు తీరొక్క టైనచో
భక్తి యనుచు తెలిసి బ్రతుక వలెను
ఆత్మ శుద్ధి కదియె అంకురమై యొప్పు
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!

ఆ.వె. మనసు లోన ధ్యాన మనునది జరుగంగ
ఆత్మ యందు దైవ మధివసించు
అంతకంటె మించి ఆనంద మేముంది?
చేరి కొలుతు నిన్ను చిత్స్వరూప!



జక్కని వేంకటరాజం
సిరిసిల్ల. 94400 21734

# ఆస్ట్రేలియాలో కొనసాగుతున్న లోకేష్ టూర్

జయభేరి, విజయవాడ, అక్టోబరు 23:



ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మసీ, పారామెడికల్ విద్యారంగాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ఆస్ట్రేలియా పర్యటనలో కీలక అడుగులు వేశారు. మెల్‌బోర్న్‌లో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యూనివర్సిటీ ఆఫ్ టాస్మానియా (UTAS) ప్రతినిధులతో ఆయన సమావేశమై, రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలపై చర్చించారు. ఏపీలో నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతోంది. టాస్మానియా యూనివర్సిటీని సందర్శించిన మంత్రి లోకేశ్‌కు, యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (అకడమిక్) ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్, ఫార్మసీ విభాగ అధిపతి ప్రొఫెసర్ గ్లెన్ జాకబ్సన్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల పాఠ్య ప్రణాళికలను ప్రపంచస్థాయికి అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఆస్ట్రేలియాలో అమలు చేస్తున్న కఠినమైన అక్రిడిటేషన్ వ్యవస్థల తరహాలో ఏపీలో కూడా కరికులం రూపకల్పన చేయాలని విజ్ఞప్తి చేశారు. శిక్షణలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), టెలిమెడిసిన్ వంటి ఆధునిక డిజిటల్ హెల్త్ టూల్స్‌ను అనుసంధానించాలని సూచించారు. ఏపీలోని వైద్య కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీకి టాస్మానియా వర్సిటీకి ఉన్న ఫార్మా, హెల్త్‌కేర్ నెట్‌వర్క్‌ను పరిచయం చేసి, పరిశ్రమలతో భాగస్వామ్యాలు కుదిరేలా చూడాలని కోరారు.అంతేకాకుండా, ఏపీలోని గిరిజన ప్రాంతాలు, టాస్మానియాలోని మారుమూల కమ్యూనిటీలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా వంటి అంశాలపై ఉమ్మడి పరిశోధనలు చేపట్టాలని లోకేశ్ ప్రతిపాదించారు. ఏపీలోని నర్సింగ్, ఫార్మసీ విద్యార్థులు, అధ్యాపకుల కోసం స్టూడెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఆస్ట్రేలియాలోని ఉద్యోగ అర్హతలకు అనుగుణంగా ఏపీ విద్యార్థులకు ప్రత్యేక స్కిల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు అందించాలని, తద్వారా వారి ప్లేస్‌మెంట్ అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు.ఈ ప్రతిపాదనలపై ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్ సానుకూలంగా స్పందించారు. ప్రపంచంలోని టాప్ 2 శాతం యూనివర్సిటీలలో తమది ఒకటని, ఇప్పటికే తమ వర్సిటీలో 1,500 మందికి పైగా భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. ఐఐటీలతో కలిసి రెన్యువబుల్ ఎనర్జీ వంటి ప్రాజెక్టులపై పనిచేస్తున్నామని, కేరళ వంటి రాష్ట్రాలతో నర్సింగ్ విద్యకు సంబంధించి ఒప్పందాలు ఉన్నాయని గుర్తుచేశారు. లోకేశ్ ప్రతిపాదనలను పరిశీలించి, ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.



### విశాఖలో గ్లోబల్ సెంటర్‌కు బుపాకు ఆహ్వానం

పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్, బ్రిటీష్ బహుళజాతి ఆరోగ్య సంరక్షణ, బీమా సంస్థ అయిన బుపా ఆసియా పసిఫిక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీఓఓ) బిజల్ సెజ్ పాల్‌తో కూడా సమావేశమయ్యారు. ఐటీ, డేటా సెంటర్ రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో బుపా గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని లోకేశ్ కోరారు.
గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ ఆరోగ్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆహ్వానించారు.
దీనిపై స్పందించిన బిజల్ సెజ్ పాల్, తమ సంస్థ 190 దేశాల్లో 38 మిలియన్ల వినియోగదారులతో పనిచేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను తమ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# వైద్య సిబ్బందిని నియమించాలి

జయభేరి, గార్ల, అక్టోబర్ 23:



పినిరెడ్డిగూడెం గ్రామంలో ఉన్న పల్లె దవాఖానాలో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని నియమించి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిపిఎం మండల నాయకులు వి. వెంకటేశ్వర్లు,ఎం.నాగమణిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల పరిధిలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో జి.సీతారాం అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం గ్రామ శాఖ సమావేశంలో వారు మాట్లాడుతూ, పల్లె దవాఖానాలో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల మందులు సకాలంలో సరఫరా కాకపోవడంతో ప్రజలకు పూర్తిస్థాయిలో ప్రభుత్వ వైద్యం అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
ఎస్సి సబ్ ప్లాన్ నిధులతో సుందరయ్య కాలనీలో అసంపూర్తిగా నిర్మించిన సైడ్ డ్రైనేజీ పనులలో మిగిలిన 30 మీటర్ల సైడ్ డ్రైనేజీ పనులను సకాలంలో పూర్తిచేయాలని కోరారు.
పోచారం క్రాస్ రోడ్డు నుండి కొండలమ్మ గుడి వరకు ధ్వంసమైన బీటీ రోడ్డును తొలగించి ప్రజల రవాణా సౌకర్యార్థం నూతనంగా బీటి రోడ్డు నిర్మించాలని రహదారి వెంబడి విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా గ్రామాలలో మద్యం, గుడుంబాలను అరికట్టాలని కోరారు.
ఈ సమావేశంలో గ్రామ శాఖ కార్యదర్శి వి. కొండయ్య,బాల, వీరభద్రం, నరేష్, ఝాన్సీ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వాసాలమర్రిలో మార్నింగ్ వాక్ కార్యక్రమం

జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 23:



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో మార్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్ష పార్టీ నాయకులు ఓర్వలేక దుష్ప్రచారాన్ని చేస్తున్నారని అన్నారు. గ్రామంలో 141 ఇందిరమ్మ ఇండ్లకు గాను 94 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు. 10 ఇండ్లకు నాలుగు లక్షల వరకు బిల్లు అకౌంట్లో పడిందని అన్నారు. గ్రామంలో ప్రాథమిక ,ఉన్నత పాఠశాలలు భవనాలు అసంతృప్తిగా ఉన్నాయని వాటిని కూడా త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఇల్లు ఏ దశలో ఉంది .ఎన్ని బిల్లులు మంజూరయ్యాయి. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు .లబ్ధిదారులకు ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులను పిలిచి పరిష్కరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరతగతిన పూర్తి చేసుకోవాలని, లబ్ధిదారులను కోరారు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మొదటగా పూర్తి చేసుకున్న ఇంటి యజమానికి యాట పొట్టేలుతో సహా, పట్టు వస్త్రాలను అందజేస్తామని అన్నారు. అనంతరం వాసాలమర్రి గ్రామ పరిధిలోని పలువుల మైసమ్మ తల్లి దేవాలయం వద్ద సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు,మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆర్డిఓ కృష్ణారెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమత తిరుపతిరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ డొంకని వెంకటేష్ యాదవ్, ఓబిసి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, పనగట్ల సుదర్శన్ గౌడ్ ,బొత్త రాములు, ఓబిసి మండల అధ్యక్షుడు రామగోని వెంకటేష్ గౌడ్, యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, పవన్ రాజ్ , మారగోని శ్రీరామ్మూర్తి, బోరెడ్డి మహిపాల్ రెడ్డి, గడ్డమీది నిఖిల్ గౌడ్, సముద్రాల వెంకటేష్, ఎలగల వెంకటేశ్వర్లు, బాలు యాదవ్ ,వంగ నారాయణరెడ్డి ,గుర్రాల కనకరాజు, చాడ కరుణాకర్ రెడ్డి, మాడోత్తు సుధాకర్ నాయక్, విద్యుత్ ఏఈ బిక్షపతి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఎస్సై తక్యుద్దీన్, ఏటీఎం రమణ, ఏపీఓ ఎర్ర నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# విద్యుత్ సరఫరాకు అంతరాయం

జయభేరి, పరవాడ:

అనకాపల్లి జిల్లా ఏపీ ఈపీడీసీఎల్ పరవాడ సెక్షన్ పరిధిలో గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.పరవాడ,వాడ చీపురుపల్లి 33/11 కెవి సబ్ స్టేషన్లలో విద్యుత్ మెయింట్ నెన్స్ పనులు చేయడం వలన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పరవాడ,తానం,భరణికం, వెన్నెలపాలెం, ఈపి బోనంగి, గొర్లివానిపాలెం, పి ఆర్ బోనంగి, కలపాక, రావాడ, దేశపాత్రునిపాలెం, జాజులవానిపాలెం, తిక్కవానిపాలెం, దళాయిపాలెం, వాడ చీపురుపల్లి, నాయుడుపాలెం, ముత్యాలమ్మపాలెం, దోసూరు పంచాయతీలు, సంబంధిత గ్రామాల్లో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయబడుతుందని తెలిపారు. పైన తెలిపిన ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఈ రామకృష్ణ కోరారు.

# డ్రైవర్ సాంబయ్య దేహానికి నివాళులు

- అర్పించిన ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

జయభేరి, పరకాల, అక్టోబర్ 23:

బుధవారం పరకాల డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ సాంబయ్య గుండెపోటుతో నిమ్స్ హాస్పిటల్లో మరణించినారు. పరకాల డిపో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో డిపో ప్రెసిడెంట్ గోవర్ధన్ నాయక్, డిపో సెక్రటరీ ప్రసాద్ లు మరణించిన సాంబయ్య యొక్క గృహానికి వెళ్లి పార్థిహదేవానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు. ఈ సందర్భంగా పరకాల ఎంప్లాయిస్ కమిటీ గౌరవ అధ్యక్షులు సోద రామకృష్ణ వారి యొక్క కుటంబసభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.



# ఘంటసాల సుబ్రహ్మణ్య శర్మ పుట్టినరోజు వేడుకలు

జయభేరి, దేవరకొండ :

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్య శర్మ పుట్టినరోజు వేడుకలు దేవాలయంలో వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ (WAM) దేవరకొండ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య అధ్యక్షులు చీదెళ్ళ వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ కోశాధికారి కొత్త సుబ్బారావు WAM మహిళా విభాగ్ అధ్యక్షురాలు చీదెళ్ళ శ్రీదేవి ప్రధాన కార్యదర్శి పందిరి జ్యోతి కోశాధికారి సముద్రాల రేణుక WAM సభ్యులు ఘంటసాల సుబ్రహ్మణ్య శర్మ శిష్య బృందం పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు, పట్టణ ఆర్యవైశ్య మహిళ సంఘం సభ్యురాలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం 2 వ రోజు పూజలు



జయభేరి, దేవరకొండ :

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కార్తీకమాసం 2 వ రోజు పూజలు వైభవంగా నిర్వహించినారు. పూజలు అనంతరం గోవింద నామాలు చదువుతూ ఆకాశదీపం ఆలయ ప్రధాన అర్చకులు ఘంటసాల సుబ్రహ్మణ్య శర్మ వారి శిష్య బృందం చే ఆకాశ దీపం ఎగరవేసినారు. కార్తీకమాసంలో ఆకాశదీపం పరమ పవిత్రం అని ఆలయ కమిటీ వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్, కోశాధికారి కొత్త సుబ్బారావు ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం కుటుంబ సభ్యులకు సహాయం



జయభేరి, దేవరకొండ :

ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదానికి గురై BN రెడ్డి నగర్ లోని నీలాద్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ప్రైవేట్ ఉద్యోగి జర్పుల సీతారాం నాయక్ ను ఉమ్మడి నల్గొండ జిల్లా ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి ఉమ్మడి నల్గొండ జిల్లా ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహాయంతో సేకరించిన విరాళాలు 51000/ రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ముదిగొండ సైదులు,ఉట్కూరు శ్రీకాంత్, షేక్ జావిద్,మన్నెం లక్ష్మణ్,దోసపాటి రాజు,సుక్క కిషన్,నకిరేకంటి సైదులు దేవరకొండ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గులాం జాఫర్,గౌరవ ముఖ్య సలహాదారులు ఎర్ర విజయ్ కుమార్,కంభంపాటి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు బండారు సుధాకర్, సహాయ కార్యదర్శి గుండగాని యకస్వామి, సహాయ కార్యదర్శి చాట్ల అఖిల్, సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎరుకల నాగరాజు, సభ్యులు జర్పుల రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫికెట్లు ప్రధానం కార్యక్రమం



జయభేరి, దేవరకొండ :

ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) దేవరకొండ నుంచి ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు I & II విభాగాల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం చివరి రోజులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి హాజరై ప్రత్యేక శిబిరంలో పాల్గొన్నవాలంటీర్ల సేవాభావాన్ని కొనియాడుతూ వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య సి ఓ ఈ జి లింగారెడ్డి ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డాక్టర్ వి. మకట్లాల్ ఎస్కే.ఆరిఫా తదితర అధ్యాపకులు , ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, గ్రామ ప్రజలు కవితలు పాల్గొన్నారు.

# మహా రుద్రయాగ శాల పనులను పరిశీలించిన సోదా రామకృష్ణ

జయభేరి, పరకాల, అక్టోబర్ 23:

గురువారం పరకాల పట్టణంలోని కుంకుమేశ్వర స్వామి దేవస్థాన స్థలంలో నవంబర్ 3 సోమవారం రోజున జరిగే మహా రుద్రయాగ శాలను సందర్శించి పనులను పరిశీలించిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, సందర్శించిన వారిలో రామకృష్ణ తో పాటుగా మహారుద్ర యాగం కమిటీ సభ్యులు కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మహా రుద్ర యాగం అధ్యక్షులు ఎర్రం లక్ష్మణ్, యాగం కోకన్వీనర్ గందె రవి, ఆముదాలపల్లి అశోక్ గౌడ్, శ్రీ కుంకుమేశ్వర ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు సంధ్య సత్యనారాయణ, తోట రవి, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, నల్లెల్ల అనిల్ కుమార్, ఏకు రాజు, డీలర్ రాజేందర్ రెడ్డి, పావుశెట్టి అనిల్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

